# 'హా రామ్'

-ఆకెళ్ళ గిరిజ

ఈ మాటలు గాడ్సే తుపాకి దెబ్బతగలగా, ఒరిగి పోతూ, మృత్యు ముఖంలో ఉన్న గాంధీ మహాత్ముడు ఉచ్ఛరించినవి. ఈ మాటలు అక్షరాలా నేనూ ఈ మధ్య అనుకోవాల్సి వచ్చింది. అయితే నేను అనుకున్న కారణం, సందర్భం వేరు...అర్థం కూడా వేరే అని, వేరుగా చెప్పనవ సరంలేదనుకుంటాను.

ఈ మధ్య నా మిత్రుడు కాళేశ్వర్రావు కలిశాడు. చాలా సంవత్సరాల తర్వాత కలవడం వల్ల, మా మధ్య పరిచయం స్నేహం మళ్ళీ చిగురు తొడిగింది. కారణం ఆయన ఉద్యోగ రీత్యా చాలా ప్రదేశాలు తిరిగి జన్మ స్థలానికి రావడమే!

కాళేశ్వ ర్రావుదో విచిత్రమైన మనస్తత్వం. ఎక్కడా ఉద్యోగంలోనూ పది కాలాలు ఇమడలేక ఎన్నో ఉద్యోగాలు, ఊళ్ళు మార్చాడని తెలిసింది. ఇప్పుడతను రిటైర్మెంటు వయస్సుకి వచ్చేశాడు. కానీ ఉద్యోగం చేయడం మానేసి చాలా కాలమైంది.

"సంసార బాధ్యతలూ అవీ పిల్లలు చూసుకుంటు



న్నారు. నేను ఏదో 'కృష్ణారామా' అనుకుంటూ, పుస్తకాలు చదువుకుంటూ కాలక్షేపం చేస్తున్నా". అన్నాడు.

"మంచిది...అయితే ఏభై యేళ్ళ వయస్సులోనే సత్కాల క్షేపం మొదలుపెట్టావన్న మాట" అన్నాను.

మాటల సందర్భంలో తాను 'శ్రీరామ చంద్రుడి నామావళి' పుస్తకం వెలువరిస్తున్నట్టు చెప్పాడు. దీనికి ఒక ప్రసిద్ధుడైన పండితుడితో ముందు మాట రాయించమని నన్నడిగాడు.

"అలాగే తప్పకుండా...రామకార్యం కోసం నావంతు ాయం తప్పక చేస్తా"నని హామీ ఇచ్చాను.

అలాగే మాట ప్రకారం చేసి ఇచ్చాను, ఏవో పాట్లు డి మొత్తానికి ఓ ఆర్నెల్ల తర్వాత కాళేశ్వర్రావు పుస్తకం ెలువరించాడు. ఆవిష్కరణ సభకి నన్ను కూడా హ్వానించాడు కానీ సమయానికి వేరే పని తగలడం వల్ల ేను వెళ్ళలేకపోయాను.

ఆ తర్వాత అతను మా ఇంటికి తెచ్చి పుస్తకం చ్చాడు. చదివి నా అభిప్రాయం చెప్పమన్నాడు. పుస్తకం ేతులోకి తీసుకుని చూశాను.

చాలా నీటుగా వచ్చింది. తప్పక చదివి అభిప్రాయం ెబుతానన్నాను. పుస్తకం చదివాను. బాగానే ఉంది.

వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన కాళేశ్వర్రావు రామ ష్టం, దాని పుట్టు పూర్వోత్తరాలు, రాముల వారి నామాలు, ర్థాలు...కొండొకచో ఎక్కడెక్కడికో వెళ్ళి ఇచ్చిన వివరణలు ర్థవంతంగానే ఉన్నాయి అనిపించింది నాకా పుస్తకం దువుతూంటే!

తర్వాత ఎప్పుడో మళ్ళీ కలిశాడు కాళేశ్వర్రావు. మాటల ందర్భంలో "పుస్తకం చదివారా?" అని అడిగాడు.

చదివాననీ...చాలా బాగా నచ్చిందని చెప్పాను. ంతోషించాడు. ఈలోగా మా ఆవిడ కాఫీ కప్పుతో త్యక్షమైంది.

కాఫీలు సేవించాక యధాలాపంగా "మీ అమ్మగా క్కడ ఉంటున్నారు;" అడిగాను.

ఎందుకంటే అతన్ని చాలా కాలంగా నేను చాలా న్నిహితంగా ఎరుగుదును.

ఈ ప్రశ్నకు కొంచెం ఇబ్బంది పడ్డట్టు ఫీలయ్యా తను. "ఆc...మా చిన్న తమ్ముడి దగ్గర ఉంటోంది..." ి నాన్చేశాడు.

"మీ తమ్ముడొకాయన ఫలానా ఆఫీస్‌లో పని స్తున్నాడు కదూ!"

"ఆc...ఉన్నాడు. వాడికెంత తలపొగరో! ఫ్యామిలీ ంతా తనే ఉద్ధరించినట్లు పోజుకొడతాడు..." అన్నాడు ళేశ్వర్రావు.

"అయితే నీకూ వాళ్ళకీ అంతగా రాకపోకల్లేవన్న టా!" అన్నాన్నేను.




"నిన్నటి నుండి మా అమ్మాయి. కనపడట్లేదోయ్?"
"అయితే వెంటనే కళ్ళ డాక్టర్‌కి చూపించుకో!"


-పి.వి.మురళీకృష్ణ
ఇ.నెం.16-11-418/3/2
ఆంధ్ర లా టైమ్స్ దగ్గర
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్-500 036.


"రాకపోకలేమిటి! నాన్సెన్స్! మా మధ్య దావాలు నడుస్తుంటేను నేనే దావా వేశాను. నాకు ఆస్తి ఇవ్వకుండా మా ఫాదర్ విల్లురాశాడు. అది చెల్లదని నాకు భాగం ఇవ్వాలనీ నేను దావా వేశాను. వెధవలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు గాని, అన్నగారికి వాటా ఇవ్వడానికి చేతులు రావడంలేదు." కడుపులో విషయమంతా కక్కేశాడు కాళేశ్వర్రావు.

'ఔరా!' అని ఆశ్చర్యపోవడం మాత్రమే నావంతయింది! నేను ఒక మాట మాట్లాడలేకపోయాను. కాస్సేపుండి వెళ్ళిపోయాడు కాళేశ్వర్రావు.

ఇంటికి పెద్ద కొడుకవడంతో...అప్పట్లో వాళ్ళ అమ్మా నాన్న ఎంతో కష్టపడి అతణ్ణి ఇంజనీరింగ్ చదివించారు. పెళ్ళికూడా ఆరోజుల్లో ఎంతో ఆర్భాటంగా జరిగింది. ఆ వెంటనే ఢిల్లీ కామెతో, ఏదో ఉద్యోగం వస్తే వెళ్ళిపోయాడు కాళేశ్వర్రావు.

అలా వెళ్ళిపోయిన మనిషి ఫాతికేళ్ళపాటు ఎప్పుడూ వెనుతిరిగి చూడలేదు. తలిదండ్రుల్ని, వెనకాల తమ్ముళ్ళని, చెల్లెళ్ళని, ఫ్యామిలీని అస్సలు పట్టించుకో లేదు.

ఇప్పుడొచ్చి ఆస్తి కోసం ముసలి తల్లిమీద, తమ్ముళ్ళ మీద దావాలువేసి వాళ్ళని ఇబ్బందుల పాలు చేస్తున్నాడన్న మాట! తండ్రిగారు పోయారు కాబట్టి బ్రతికిపోయారు.

ఇలాంటి వ్యక్తిత్వం ఉన్న మనిషి శ్రీరామ చంద్రుడి మీద ఎంత మంచి అర్థవంతమైన పుస్తకం రాస్తే ఏం..నిజ జీవితంలో ఆ శ్రీరాముడు పాటించిన పితృవాక్య పరిపాలన, సోదర ప్రేమ మొదలైన ఆదర్శాలకి నీళ్ళు వదిలేశాక!

బల్లమీధ ఎదురుగా కాళేశ్వర్రావు పుస్తకం కనబడుతోంది. నాకు చాలా కోపం వచ్చింది. వెంటనే తీసి ఆ పుస్తకాన్ని చెత్త కుప్పలో 'హేరామ్' అంటూ విసిరేశాను.


-ఆకెళ్ళ గిరిజ
ఇ.నం.21-138/3,
ప్లాట్ నం.41, ఉత్తమ్‌నగర్
సఫిల్‌గూడ,
హైదరాబాద్-47.


★


సీరియల్
త్వరలో
ప్రారంభం...
మనసా
తుళ్ళి
పడకే...
అర్చనా
చౌహాన్